- నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో ఏడుగురి అరెస్టు
- మనకు పదేండ్ల ముందే గుండెపోటు!
- 629 మందికి పోలీస్ సేవా పతకాలు
- పప్పు ధాన్యాల నిల్వలపై కేంద్రం ఆంక్షలు
- రైళ్లలో జనరల్ కోచ్‌ల సంఖ్య రెట్టింపు

..లోపలి పేజీల్లో



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


ఆదివారం SUNDAY 23.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+ 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ॥ సంచిక (Issue): 360 ॥ వెల (Price) రూ.8.00 | విదియ

ఆదివారం, సూర్యోదయం: 5-43, సూర్యాస్తమయం: 6-53. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: విదియ రాత్రి 3-26 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ సాయంత్రం 5-03 వరకు. వర్జ్యం: రాత్రి 12-41 నుంచి రాత్రి 2-12 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-13 నుంచి సాయంత్రం 6-52 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 5-07 నుంచి సాయంత్రం 5-58 వరకు. అమృతకాలం: పగలు 12-25 నుంచి పగలు 1-58 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


- ముఖ్యమంత్రి కండ్లు తెరవండి...



తమకు రెగ్యులర్‌గా స్టయిఫెండ్ ఇవ్వడంతోపాటు ఉస్మానియా దవాఖానకు కొత్త భవనం నిర్మించాలని డిమాండ్ చేస్తూ సికింద్రాబాద్ గాంధీ దవాఖానలో జూనియర్ డాక్టర్లు శనివారం కండ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. తమ సమస్యలు తక్షణం పరిష్కరించాలని, లేదంటే అత్యవసర సేవలు మినహా అన్ని సేవలను నిలిపివేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. › 2



## ఒక్క ఉద్యోగమన్నా ఇచ్చారా?

- నిరుద్యోగుల ఆశలు అడియాసలు
- క్యాబినెట్‌లో ఏ ఒక్క నిర్ణయమూ లేదు
- హామీలు, సమస్యలపై ఏ చర్చా లేదు
- 'గ్రూప్స్' డిమాండ్లు పరిష్కరించాలి
- నిరుద్యోగులకిచ్చిన హామీలు నెరవేర్చాలి
- సీఎంకు హరీశ్ బహిరంగ లేఖ › 3

## రాహుల్‌కు లేఖలో రక్తపు సంతకం!

- మీ హామీలు కూడా నీటిపై రాతలేనా?
- జాబ్ క్యాలెండర్ ప్రకటన ఏమైంది?
- గ్రూప్స్‌లో పోస్టుల పెంపు ఉత్తమాటేనా?
- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు దాటినా హామీలు అమలుకావా?
- నిరుద్యోగులకు మీరిచ్చే విలువ ఇదేనా?
- సర్కారుపై కట్టలు తెంచుకున్న ఆగ్రహం
- రాహుల్‌కు నిరుద్యోగుల లేఖాస్త్రం › 10

- కేంద్రమంత్రి 'నీట్'గా నిలబడండి..



'నీట్'ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ శనివారం పలు విద్యార్థి, యువజన సంఘాలు కాచిగూడలోని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇంటి వద్ద ఆందోళనకు దిగాయి. వారిని అడ్డుకున్న పోలీసులు.. విద్యార్థి సంఘాల నాయకులను అరెస్ట్ చేసి నల్లకుంట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. › 11

# మంత్రుల కుతకుత

## సీఎం కర్ర పెత్తనంపై అమాత్యుల కినుక

- ఇద్దరు మంత్రులకే పెత్తనం ఏమిటని మండిపాటు
- ప్రజల దృష్టిలో మమ్మల్ని డమ్మీలుగా చూపేందుకేనా?
- మొదటిసారి మంత్రి అయిన వ్యక్తికి అందలమా?
- మంత్రులుగా అపార అనుభవమున్నా పట్టించుకోరా
- కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యానికి పాతర
- రేవంత్ నిర్ణయంపై సీనియర్ మంత్రుల రుసరుస
- నేతల అంతర్గత చర్చల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహం

### మా నోటికి తాళం వేస్తారా..?



హైదరాబాద్, జూన్ 22 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్ రెడ్డి కర్ర పెత్తనం పట్ల మంత్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలను ఇద్దరు మంత్రులు మాత్రమే వెల్లడించాలన్న సీఎం నిర్ణయం పట్ల వారు తీవ్రంగా మండిపడుతున్నారు. మంత్రులుగా అపార అనుభవం కలిగిన తమను ఒక్కసారి కూడా మంత్రిగా పనిచేసిన అనుభవం లేని సీఎం రేవంత్‌రెడ్డి శాసించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలపై ఇద్దరు మంత్రులు మాత్రమే మాట్లాడటం అనేది గతంలో ఏ ముఖ్యమంత్రి హయాంలోనూ లేదని మండిపడుతున్నారు. ప్రస్తుత మంత్రివర్గంలోని తుమ్మల నాగేశ్వర్‌రావు, దామోదర రాజనరసింహ, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ తదితరులు గతంలో రెండు, మూడు పర్యాయాలు మంత్రులుగా పని చేసిన అనుభవం ఉన్నవారే. వీరిలో దామోదర రాజనరసింహ గతంలో డిప్యూటీ సీఎంగా కూడా పనిచేశారు. ఇక తుమ్మల › 2వ పేజీలో

# కాంగ్రెస్ ద్వంద్వ నీతి



- పార్టీ ఫిరాయింపులపై రాష్ర్టానికో నీతి
- హర్యానాలో బీజేపీలోకి కాంగ్రెస్ ఎమ్మెల్యే
- అనర్హత వేటు వేయాలంటూ స్పీకర్‌కు లేఖ
- ఇక్కడ మాత్రం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను యథేచ్ఛగా చేర్చుకుంటున్న కాంగ్రెస్
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, జూన్ 22 (నమస్తే తెలంగాణ): 'మందిది మంగళవారం.. మనది సోమవారం' ఈ సామెత కాంగ్రెస్ పార్టీకి సరిగ్గా సరిపోతుంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఇతర పార్టీలో చేరితే గగ్గోలు పెడుతున్న ఆ పార్టీ పెద్దలు, మరికొన్ని రాష్ర్టాల్లో మాత్రం ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుంటూ సంబురాలు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ ద్వంద్వనీతికి హర్యానా, తెలంగాణ రాష్ర్టాలు ఉదాహరణగా నిలుస్తున్నాయి. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కిరణ్‌చౌదరి బీజేపీ తీర్థం పుచ్చుకోవడంతో రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు పెడబొబ్బలు పెడుతున్నారు. తొషమ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున గెలిచిన కిరణ్ చౌదరి ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం బీజేపీలో చేరారు. దీంతో ఆమెపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లోని › 2వ పేజీలో

### పార్టీ మారాలని ప్రభుత్వం ఒత్తిడి

- నాతోపాటు భార్య, కొడుకుపైనా కేసులు
- ఆరు నెలల్లో నాలుగైదు కేసులు పెట్టారు
- కేసులు కొత్తకాదు.. పార్టీ మారే ప్రసక్తే లేదు
- జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పల్లా వెల్లడి
- యూఎస్ వర్జీనియాలో మీట్ అండ్ గ్రీట్

› 2



### చెంచు మహిళకు అండగా బీఆర్‌ఎస్

నాగర్‌కర్నూల్ దవాఖానలో చికిత్స పొందుతున్న కొల్లాపూర్ మండలం మొలచింతపల్లి గ్రామానికి చెందిన చెంచు మహిళ ఈశ్వరమ్మను శనివారం పరామర్శించి రూ. 1.5 లక్షల ఆర్థికసాయం అందిస్తున్న మాజీ మంత్రులు సత్యవతిరాథోడ్, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, బీరం హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు › 10

# హైదరాబాద్ రియల్‌ఎస్టేట్‌కు అమరావతి ముప్పు!



- రాజధాని శివారులో పడిపోతున్న క్రయవిక్రయాలు
- ఆర్నెల్లుగా నిలిచిన భూవినియోగ మార్పిడి అనుమతులు
- కొత్త వెంచర్లు లేక రియల్టర్లు డీలా..
- సర్కారు మేల్కొనదా?

**హైదరాబాద్ నగరమంటే రియల్ ఎస్టేట్ సందడి. మార్కెటింగ్ ఏజెంట్లతో పాటు సాధారణ యువకుడు సైతం ఈ రంగాన్ని ఉపాధి మార్గంగా మలుచుకున్నాడు. కానీ గత కొన్ని నెలలుగా మహా నగరంలో 'రియల్' కళ తప్పింది. ముఖ్యంగా నిత్యం హడావుడిగా ఉండే శివారు ప్రాంతాల్లో ఆ సందడే కనిపించటం లేదు. ఇందుకు అనేక సామాజిక కారణాలున్నా ప్రభుత్వపరంగా ఆశించిన సహకారం లేకపోవటం రియల్టర్లను ఆవేదనకు గురి చేస్తున్నది. ఇందులో భాగంగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి వినిపిస్తున్న ప్రధాన కారణం.. కొత్త వెంచర్లకు అవకాశం లేకపోవటం.**

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జూన్ 22 (నమస్తే తెలంగాణ): సాధారణంగా నివాసయోగ్య (రెసిడిన్షియల్) జోన్‌లో ఉన్న భూముల్లో వెంచర్లకు అనుమతులు వచ్చే అవకాశం ఉన్నా నగరం చుట్టూ అనేక ప్రాంతాల్లో ఇతర జోన్లలోని భూములను నివాసయోగ్య భూముల జాబితాలోకి మార్చేందుకు కావాల్సిన 'భూ వినియోగ మార్పిడి (చేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్)' అనుమతులు నిలిచిపోవటం రియల్ ఎస్టేట్ రంగాన్ని నీరుగార్చుతున్నదని రియల్ వ్యాపారులు వాపోతున్నారు. విశ్వ నగరంగా మారుతున్న హైదరాబాద్ తెలంగాణకు మాత్రమే కాదు.. దేశానికి సైతం ఆర్థిక ఇంజిన్. అంతర్జాతీయ మౌలిక వసతులు ఉన్న ఈ మహా నగరంలో విద్య, వ్యాపార, పారిశ్రామిక, ఐటీ రంగాలే కాదు.. రియల్ ఎస్టేట్ రంగం చాలా కీలకం. ఏటా రూ.లక్షల కోట్ల లావాదేవీలు జరిగే ఈ రంగంలో అదేరీతిన ఉపాధి అవకాశాలు ఉన్నాయి. అందుకే తెలంగాణ ఏర్పడిన తర్వాత వచ్చిన మౌలిక వసతులతో దేశంలోని ఢిల్లీ, ముంబై, బెంగళూరు, కోల్‌కత్తా, చెన్నై వంటి మహా నగరాలను సైతం హైదరాబాద్ వెనక్కి నెట్టింది. ఆఫీస్ స్పేస్‌లోనైతే దేశంలోనే రారాజుగా నిలిచింది. అలాంటి మహా నగరంలో ఇప్పుడు రియల్ ఎస్టేట్ రంగం కళ తప్పింది. లక్షల చదరపు అడుగుల్లో అపార్టుమెంట్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్నా, గతంలోని దూకుడు కనిపించక బిల్డర్లు ఆవేదన చెందుతున్నారు. శివారు ప్రాంతాల్లోనైనా కొత్త వెంచర్ల ద్వారా ఊపు వచ్చే అవకాశమున్నా పలు కారణాలు కొత్త ప్రాజెక్టులకు మోకాలడ్డుతున్నాయి. ఇప్పటికే నగరానికి వంద కిలోమీటర్ల



పరిధిలోని భూములు అత్యధికం వెంచర్లుగా మారాయి. ఇందులో సింహభాగం గతంలో జరిగినవి కాగా, నివాసయోగ్య జోన్‌లో ఉన్న వాటిని హెచ్‌ఎండీఏ అనుమతులతో వెంచర్లుగా మారుస్తున్నారు. కానీ నివాసేతర జోన్‌లోని భూముల్లో వెంచర్లు చేయటం ఇప్పుడు వ్యాపారులకు సవాల్‌గా మారింది.

#### ఆర్నెల్లుగా నిలిచిన సీఎల్‌యూ అనుమతులు

గతంలో హెచ్‌ఎండీఏ రూపొందించిన మాస్టర్ ప్లాన్-2031 ప్రకారం భూమిని పన్నెండు రకాల జోన్లుగా విభజించారు. నివాసం, వ్యవసాయం, వినోదం, పారిశ్రామికం, అటవీ.. ఇలా పన్నెండు జోన్లలోని సబ్ జోన్లు కలుపుకొని సుమారు 21-24 రకాలుగా విభజన జరిగింది. ఇందులో నివాసయోగ్య జాబితాలో ఉన్న భూముల్లోనే వెంచర్లకు అవకాశం ఉంటుంది. మిగిలిన జోన్లలోని భూములను నివాసయోగ్యంలోకి మార్చుకొని (భూ వినియోగ మార్పిడి) ఆ తర్వాత వెంచర్లు చేపట్టాల్సి ఉంటుంది. ఈ క్రమంలో బయో కన్జర్వేషన్ మినహా దాదాపుగా మిగిలిన జోన్లలోని భూములను నివాసయోగ్యంలోకి మార్చుకొనే వీలున్నది. ఇందుకోసం సదరు యజమానులు భూ వినియోగ మార్పిడి కింద దరఖాస్తు చేసుకోవాలి. అధికారులు నిబంధనల ప్రకారం వాటిని పరిశీలించి నిర్దేశిత రుసుముతో ప్రతిపాదిస్తే ప్రభుత్వం పరిశీలించి ఉత్తర్వులు జారీ చేస్తుంది. అయితే నగరం చుట్టూ నివాసయోగ్య భూములు కాకుండా ఇతర జోన్లలో వేల ఎకరాల భూములు ఉన్నాయి. వాటిని వెంచర్లుగా చేసేందుకు అవకాశం ఉన్నా, ఆర్నెల్లుగా భూ వినియోగ మార్పిడి అనుమతులు ఇవ్వకపోవటంతో కొత్త ప్రాజెక్టులకు అంకురార్పణ జరగటం లేదు. చాలా దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. దీంతో ప్రభుత్వ ఖజానాకు కూడా రూ.వందల కోట్ల ఆదాయం నిలిచిపోయింది. ప్రభుత్వం ఇప్పటికైనా భూ వినియోగ మార్పిడికి అనుమతులు ఇవ్వాలని రియల్టర్లు కోరుతున్నారు. ముఖ్యంగా ఏపీలో టీడీపీ ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో అమరావతి రాజధాని అభివృద్ధి కూడా హైదరాబాద్ రియల్ రంగంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నదని పలువురు రియల్టర్లు స్పష్టం చేస్తున్నారు. అనుమతులు వచ్చిన తర్వాత ప్రాజెక్టు పట్టాలెక్కేందుకు కనీసం ఆర్నెల్ల సమయం పడుతుందని, ఈ క్రమంలో ఇక్కడ కొత్త వెంచర్లకు అవకాశం లేకపోతే రియల్టర్లు అమరావతివైపు చూసే అవకాశమూ లేకపోలేదని ఓ రియల్టర్ అభిప్రాయపడ్డారు. వ్యాపారులకు టర్నోవర్ అనేది ప్రధానమని, అందుకే నెలల తరబడి ఖాళీగా ఉండటం కంటే అవకాశం ఉన్నచోటుకు వెళ్లడం శ్రేయస్కరమనే కోణంలో ఆలోచిస్తారని పేర్కొన్నారు.

### నీట్-పీజీ పరీక్ష వాయిదా

- త్వరలో కొత్త తేదీని ప్రకటిస్తాం
- కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటన
- పరీక్షకు ముందు రోజు నిర్ణయం

› 8

### ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్‌పై వేటు

ఐటీపీఓ ఎండీకి అదనపు బాధ్యతలు

› 8

### మీ ఐడీపై పరాయి వారికి టికెట్లు బుక్ చేస్తే జైలుకే

› 8

అమల్లోకి కొత్త ఐఆర్‌సీటీసీ రూల్స్

### 9.15కు రాకుంటే సగం రోజు సెలవు తీసుకున్నట్టే!

› 8

ఉద్యోగులకు కేంద్రం సర్క్యులర్

# శ్రీశైలం ఇక ఎడారే!

## తుంగభద్రకు పూడిక సాకుతో నావలి రిజర్వాయర్ విస్తరణకు కర్ణాటక స్కెచ్

## బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మార్చేందుకు 31 నుంచి 52 టీఎంసీలకు విస్తరణ

- ఎల్ఎల్‌సీకి సమంగా మరో కాలువ
- వరదజలాల మళ్లింపునకు పాచిక
- ఇప్పటికే బేసిన్ రాష్ర్టాలకు డీపీఆర్
- వచ్చే తుంగభద్ర బోర్డు మీటింగ్‌లో చర్చ
- రాష్ర్టాలను ఒప్పిస్తామన్న సిద్దరామయ్య
- గుట్టుచప్పుడు కాకుండా 'డీకే' పావులు
- నోరుమెదపని రేవంత్ రెడ్డి సర్కారు
- 2022లోనే విస్తరణ ప్రతిపాదన
- వ్యతిరేకించిన బీఆర్‌ఎస్ సర్కారు
- ప్రతిపాదనలు అమలైతే రాష్ర్టానికి నష్టం



హైదరాబాద్, జూన్22 (నమస్తే తెలంగాణ): ఓ వైపు గోదావరి జలాలను తమిళనాడుకు తరలించేందుకు కేంద్రం కుట్రపన్నుతుంటే.. మరోవైపు కృష్ణాజలాలను చెరబట్టేందుకు కర్ణాటక కాంగ్రెస్ సర్కారు మళ్లీ పాచికలు వేస్తున్నది. తుంగభద్ర డ్యామ్‌లో పూడిక పేరుకున్నదనే సాకుతో నావలి రిజర్వాయర్‌ను విస్తరించేందుకు సిద్ధమైంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గుట్టుగా సంప్రదింపులు జరుపుతూ చర్యలు ముమ్మరం చేసింది. ఈ విషయాన్ని తాజాగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య సైతం బాహాటంగానే ప్రకటించారు. ఇప్పటికే డీపీఆర్‌లను అన్ని రాష్ర్టాలకు పంపడంతోపాటు, రాబోయే తుంగభద్ర బోర్డు సమావేశంలో చర్చించేందుకు › 2వ పేజీలో

# బేవరేజెస్ జీఎం బదిలీకి బ్రేక్!

- ఉద్యోగుల ఆందోళనతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం
- మంత్రిని కలిసి నిర్ణయం మార్చుకోవాలన్న సిబ్బంది
- మద్యం డిపోల్లోనే ఉద్యమాలు చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 22 (నమస్తే తెలంగాణ): కొత్త మద్యం కంపెనీలకు ఇచ్చిన అనుమతుల వ్యవహారంలో బాధ్యుడిని చేస్తూ బేవరేజెస్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ అబ్రహాంపై బదిలీ వేటు వేయాలనుకున్న ప్రభుత్వం..తన నిర్ణయం నుంచి వెనుకకు తగ్గినట్టు తెలిసింది. ఎవరో చేసిన తప్పునకు జీఎంను బలి చేయడంపై రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. వారంతా కలిసికట్టుగా వచ్చి ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి.. జీఎంను › 10వ పేజీలో




# రైల్వే సేవలపై జీఎస్టీ ఎత్తివేత

## తొలి మూడేండ్ల బకాయిలపై వడ్డీ, జరిమానాలు రద్దు

53వ జీఎస్టీ మండలి భేటీలో నిర్ణయం

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల వెల్లడి › 12


